ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపర చటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ కనపర్తి శ్రీనివాస్, S/o యదగిరి, R/o. హనుమాజిపేట గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు H.No. 3-42, మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం 298.41 చ.గజాలు, హనుమాజిపేట గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 22-05-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపర చటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ మ్యాకల శ్రీనివాస్, S/o ఎల్లయ్య, R/o. శత్రజుపల్లి గ్రామం, వేములవాడ పట్టణం మరియు మండలం, కరీంనగర్ జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం 302.50 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 58, కుర్మపల్లి లోకలిటి, శత్రజుపల్లి గ్రామం, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 22-05-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపర చటం ఏమనగా నా క్లయింట్ శ్రీ తూటి వేణు, S/o కనుకయ్య, R/o. కందికట్కూర్ గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం 423.5 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 424/1/2, కందికట్కూర్ గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 22-05-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

WANTED

★ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు గైనిక్, అనుభవం గల నర్సులు (GNM/B.Sc Nursing) కావలెను. స్వయంగా సంప్రదించండి: పుల్లెల హాస్పిటల్, KNR.
NTK-317429

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

సెస్టోబాల్ పోటీల్లో ఇండియాకు గోల్డ్‌మెడల్

- ప్రతిభ చాటిన చెక్కపల్లి యువకుడు

గోల్డ్‌మెడల్ సాధించిన అనిల్‌కు స్వాగతం పలుకుతున్న స్నేహితులు

వేములవాడ రూరల్,మే 22: వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపెల్లి అనిల్ సెస్టోబాల్ పోటీల్లో ఇండియాకు గోల్డ్‌మెడల్ అందించాడు. ఈసందర్భంగా అనిల్ మాట్లాడుతూ, ఈనెల 16 నుంచి 21 వరకు మలేషియాలో జరిగిన టోర్నమెంట్‌లో ఇండియా తరపున ఆడి చాంపియన్‌షిప్‌తోపాటు గోల్డ్‌మెడల్ సాధించినట్లు పేర్కొన్నాడు. కాగా, రాష్ట్ర సెస్టోబాల్ క్రీడాకారులు, స్నేహితులు అనిల్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం పలికారు. పల్లెటూర్‌లో పుట్టి సెస్టోబాల్ పోటీల్లో ఇండియాకు గోల్డ్‌మెడల్‌ను అందించిన అనిల్‌ను వేములవాడ ప్రాంత క్రీడాకారులు అభినందించారు.

కల్యాణం.. కమనీయం

వేడుకలకు ఉత్సవమూర్తులను తీసుకువస్తున్న అర్చకులు

వేములవాడ రూరల్, మే 22: మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గుట్టపై ఉన్న శ్రీలక్ష్మీ నర్సింహస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు రాజన్న ఆలయ స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు విజయసింహచారి, రామకృష్ణాచారి, హర్షవర్ధనచారి ఆధ్వర్యంలో కల్యాణతంతు నిర్వహించారు. పెద్దసంఖ్యలో వచ్చిన భక్తులతో నాంపెల్లి గుట్ట నిండిపోయింది. ఇక్కడ ఆలయ ఏఈవో, సూపరింటెండెంట్లు, ఆలయ ఇన్‌చార్జి తదితరులున్నారు.

జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్‌గా వేణుగోపాల్

జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

వేములవాడ రూరల్, మే 22 : వేములవాడ మండలం అగ్రహారంలోని జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్‌గా వేణుగోపాల్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల జేఎన్‌టీయూ వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన వేణుగోపాల్ సిరిసిల్ల జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టగా అధ్యాపకులు, కళాశాల సిబ్బంది సన్మానించారు.

సిరిసిల్ల రూరల్ : జనగామలో ప్రచారం నిర్వహిస్తున్న వెంకట రమణారెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిరిసిల్ల నేతల ప్రచారం

సిరిసిల్ల రూరల్, మే 22 : ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేశ్‌రెడ్డి తరపున జనగామ పట్టణంలో సిరిసిల్ల బీఆర్ఎస్ నేతలు బుధవారం ప్రచారం నిర్వహించారు. స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ జూకంటి లక్ష్మి, వార్డు అధ్యక్షులు దామెర రాజుతో కలిసి సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మండల జాగృతి అధ్యక్షుడు కందూకూరి రామాగౌడ్ పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ నేతలు శ్రీశైలం, శ్రీనివాస్, తదితరులున్నారు.

ముస్తాబాద్, మే 22 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రులకు ప్రతినిధిగా ప్రశ్నించే గొంతుకు ఊపిరి పోయాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ పట్టభద్రులను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని జనగామ జిల్లా కేంద్రంలోని 11, 12వ వార్డుల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారంలో చిగురు నరేశ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెగ్గ నరేశ్, గోపాల్ పల్లి గ్రామాధ్యక్షుడు నర్సింలు, నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ నందు నాయకులు పాల్గొన్నారు.

చౌడాలమ్మ దేవి కల్యాణం

గంభీరావుపేట, మే 22: మండలంలోని కొత్తపల్లిలో చౌడాలమ్మ దేవి కల్యాణోత్సవాన్ని యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి సమర్పించి, ఒడి బియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు గొడుగు దేవయ్య, ఎలుక రాజు, శ్రావణ్‌యాదవ్, మల్లయ్య, రాజు, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి జయంత్యుత్సవాలు

సిరిసిల్ల రూరల్ మే 22 : మండల కేంద్రంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి జయంత్యుత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అభిషేకం, స్వామి వారి అలంకరణ, సుదర్శన హోమం కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. సాయంత్రం స్వామివారి శోభాయాత్ర నిర్వహించారు. ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులున్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

రుద్రంగి, మే 22 : మండలంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుతహసీల్దార్ శ్రీలత బుధవారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. రిజిస్టర్లను తనిఖీ చేసి రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తడవకుండా టార్పాలిన్లు కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా ఎప్పటికప్పుడు చూస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ నవీన్, రైతులు, సొసైటీ సిబ్బంది ఉన్నారు.

కోడ్ ముగియగానే బదిలీలు!

- దేవాదాయశాఖలో ఉద్యోగుల బదిలీలపై చర్చ
- ఇటీవలే అధికారులతో మంత్రి సురేఖ సమీక్ష
- విధివిధానాలపై ఉద్యోగుల్లో ఆందోళన

వేములవాడ, మే 22: కోడ్ ముగియగానే దేవాలయాల్లో పనిచేసే ఉద్యోగుల బదిలీలు చేపట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజారామాయ్యర్, కమిషనర్ హన్మంతరావు హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో గత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ భూముల పరిరక్షణ, దీర్ఘకాలికంగా ఆలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. బదిలీల్లో ఎలాంటి నిబంధనలు తీసుకువస్తారోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

వివరాలు సేకరించిన అధికారులు..

రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను దేవాదాయ శాఖ ఇప్పటికే సేకరించింది. దీర్ఘకాలికంగా ఒకేచోట పనిచేస్తున్న ఉద్యోగులపై ఆరోపణలు వస్తుండడంతో అంతర్ దేవాలయాల బదిలీలు చేపట్టాలని సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. దీంతో బదిలీల ప్రక్రియ ఉద్యోగుల్లో చర్చనీయాంశమైంది.

కోడ్ ముగియగానే..

పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఉద్యోగుల బదిలీలలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పాఠశాలలు కూడా ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున బదిలీలపై ఉద్యోగుల్లో ఉత్కంఠ మొదలైంది. ఏదైనా ఆప్షన్లు అడుగుతారా.. లేదా నేరుగా బదిలీ చేస్తారా అనే వివరాలు తెలియాల్సి ఉన్నది.

రాజన్న ఆలయ ఉద్యోగుల వివరాలు

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలు ఇలా ఉన్నాయి. అర్చకులు 73, సహాయ కార్యనిర్వహణ అధికారులు నలుగురు, పర్యవేక్షకులు 13, సీనియర్ అసిస్టెంట్లు

17, జూనియర్ అసిస్టెంట్లు 25, రికార్డు అసిస్టెంట్లు 30, అటెండర్లు నలుగురు, ఇంజినీరింగ్ విభాగం ఈఈ ఒకరు, డీఈ ఇద్దరు, ఏఈ ముగ్గురు, ప్లంబర్ ఒకరు, పంప్ ఆపరేటర్ ఇద్దరు, హెల్పర్ ఒకరు, డ్రైవర్లు ముగ్గురు, థియేటర్ అసిస్టెంట్ ఒకరితో మొత్తం 107మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు.

చిన్నారుల గొప్పమనసు

- పిచ్చుక దాహం తీర్చిన పిల్లలు

చిన్నారులు గొప్ప మనసు చాటుకున్నారు. జిల్లా కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ వద్ద కొందరు చిన్నారులు బుధవారం ఆడుకోవడానికి చెట్ల వద్దకు వచ్చారు. ఈ సమయంలో వారికి ఎండ దెబ్బకు విలవిలలాడుతున్న పిచ్చుక కనిపించింది. తంగళ్లపల్లి మండలం మండెపల్లికి చెందిన గాధగోని నిహాంత్, హర్షిత్, త్రినయ్ పక్షికి నీటిని అందించారు. నీటిని తాగిన పక్షి ఊపిరి పోసుకొని ఎగరడంతో వారంతా సంతోషించారు.

-కలెక్టరేట్/సిరిసిల్ల రూరల్, మే 22

ఘనంగా బీరప్ప ఉత్సవాలు

వేములవాడ రూరల్, మే 22 : వేములవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్‌లో బీరప్ప ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గొల్ల కుర్మలు ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే బీరప్ప ఉత్సవాలను వారం రోజులు నిర్వహిస్తారు. బుధవారం జరిగిన ఉత్సవాల్లో బీజేపీ నాయకుడు చెన్నమనేని వికాస్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ అధ్యక్షులతోపాటు వైస్ ఎంపీపీ జక్కుల కవిత ఉన్నారు.

రోడ్డుపై ధాన్యం తరలింపునకు ఆదేశం

రాజన్నపేటలో వరిధాన్యం తూకం చేస్తున్న హమాలీలు

ఎల్లారెడ్డిపేట/కలెక్టరేట్, మే 22: మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన కొనసాగుతుండటంపై రోడ్లపైనే ధాన్యం రాశులు పేరిట ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట, గొల్లపల్లి, బొప్పాపూర్, కోరుట్లపేట, ఎల్లారెడ్డిపేట, అల్మాస్‌పూర్ కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రహదారిపై ఉన్న ధాన్యం కుప్పలను పరిశీలించి తొందరగా కొనుగోలు చేసి మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. రవాణా గుత్తేదారుతో మాట్లాడి వాహనాలను సమకూర్చి ధాన్యం తరలించేలా చేశారు. అలాగే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అక్కడి రైతులకు ధాన్యం కుప్పలు రోడ్లపై పోయరాదని పేర్కొన్నారు. వెంటనే అక్కడి ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. ఎల్లారెడ్డిపేట మండల పరిధిలో ఉన్న అన్ని కేంద్రాల్లో కొనుగోళ్లు ముగింపు దశలోకి వచ్చాయని వెల్లడించారు.

ఆవు, దూడ విక్రయంపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఐకి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

చందుర్తి, మే 22 : నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామికి ఆలయానికి చెందిన ఆవు, దూడను ఆలయ పూజారులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులకు సమచారమివ్వకుండా విక్రయించారని బుధవారం గ్రామస్తులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఓ భక్తుడు దానం ఇచ్చిన ఆవుతోపాటు దూడను ఆలయ కమిటీకి సమాచారం ఇవ్వకుండా కటిక వాళ్లకు విక్రయించారని పేర్కొన్నారు. వెంటనే విచారణ చేసి ఆవు, దూడను తిరిగి ఆలయ కమిటీకి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐని కోరారు. ఇక్కడ చైర్మన్ నక్క గంగాధర్, కమిటీ సభ్యులు ముత్యాల నరేశ్, సంపునూరి దశరథం, చింతకుంట గంగాధర్, సాగర్, శ్రీనివాస్, పేరుక గంగరాజు, ముప్పిడి సత్యం గ్రామస్తులున్నారు.

ఉత్తమ ర్యాంకులతో ఉన్నతోద్యోగం సాధించాలి

- పోపా జిల్లా ప్రధాన కార్యదర్శి పున్నం చందర్

విద్యార్థులతో పోపా ప్రతినిధుల బృందం సభ్యులు

రాజన్న సిరిసిల్ల, మే 22 (నమస్తే తెలంగాణ): మంచి ర్యాంకులు పొంది భవిష్యత్తులో ఉన్నతోద్యోగాలు సాధించాలని పద్మశాలీ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పున్నం చందర్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో పోపా ఆధ్వర్యంలో 45 రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలో రాణించేలా తీర్చిదిద్ది ఉన్నతోద్యోగాలు పొందాలన్నదే పోపా ఉద్దేశ్యమని తెలిపారు. పోపా ద్వారా 80 విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. మండల విద్యాధికారి దూస రఘుపతి మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు విద్యాబోధన చేయడంపై వారిని అభినందించారు. ఈనెల 24న జరిగే పాలిటెక్నిక్ పరీక్షలో గందరగోళానికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థులకు పోపా అందిస్తున్న సేవలను కొనియాడారు. పోపా ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పోపా ప్రతినిధి గాజుల ప్రతాప్ మాట్లాడుతూ, ఉచిత పాలిటెక్నిక్ బోధన పోపా ఉపాధ్యాయుల విజయమని, మరిన్ని కార్యక్రమాల రూపకల్పనకు ప్రేరణగా ఈవిద్యాబోధన నిలుస్తుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోపా ప్రతినిధులు సీనియర్ జర్నలిస్టు మచ్చ ఆనంద్, వాసాల హరిప్రసాద్, ఆడుపు వేణు, మామిడాల భూపతి, బైరి రవీందర్, సామల తిరుపతి, కొంపెల్లి కృష్ణ, కోడం పూర్ణిమ, బైరి రమాదేవి, కనుకుంట్ల తిరుమల, జక్కనీ నవీన్, శ్రీపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంపద వనాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

బోయినపల్లి: నీలోజిపల్లిలో సంపద వనాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ భీమ్యానాయక్

బోయినపల్లి, మే 22: నీలోజిపల్లి, కొదురుపాక గ్రామాల్లోని సంపద వనాలను అడిషనల్ కలెక్టర్ భీమ్యానాయక్ బుధవారం పరిశీలించారు. దశాబ్ది ఉత్సవాల్లో ఉత్సవాల్లో భాగంగా రెండు గ్రామాల్లోని సంపద వనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వాటి స్థితి గతులను ఆయన ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ పుష్పలత, ఇంజినీరింగ్ అధికారులున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

చందుర్తి, మే 22: మండలంలోని మల్యాల గ్రామంలో బుధవారం షార్ట్ సర్క్యూట్‌తో బిటుకు లచ్చయ్య ఇల్లు దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం, ఉదయం బిటుకు లచ్చయ్య భార్యతో కలిసి పొలం పనులకు వెళ్లాడు. మధ్యాహ్నం ఒక్కసారిగా ఆయన ఇంట్లో నుంచి మంటలు రావడాన్ని గమనించిన స్థానికులు లచ్చయ్యకు సమాచారమిచ్చారు. గ్రామస్తుల సహాయంతో మంటలు ఆర్పారు. ఇంట్లో నిల్వ ఉంచిన ధాన్యం, వస్తువులు బూడిదయ్యాయి. సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. ఇంట్లో ఎవరూ లేక పోవడంతో ప్రాణాపాయం తప్పింది.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోనరావుపేట, మే 22: మండలంలోని వెంకట్రావుపేటలో ఉపాధి హామీ కూలీ పనికి వెళ్లిన మారుపాక రాజవ్వ మృతి చెందగా బీఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ మంతెన సంతోష్ తదితరులు ఉన్నారు.

జిల్లా కాపు సంఘం అధ్యక్షుడిగా బొప్ప దేవయ్య

అధ్యక్ష కార్యదర్శులు దేవయ్య, శంకర్

వేములవాడ, మే 22 : వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రంలో బుధవారం జిల్లా కాపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో అధ్యక్షుడి స్థానానికి ఆవునూరి గూడెం చెందిన బొప్ప దేవయ్య, ప్రధాన కార్యదర్శి పదవికి చందుర్తికి చెందిన పొంచెట్టి శంకర్ మాత్రమే నామినేషన్ వేయగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు ఎడ్ల కిషన్, మల్లారెడ్డి, మల్లేశం తెలిపారు. నూతనంగా ఎన్నికైన వీరిని అడ్‌హక్ కమిటీ సభ్యులు అగ్గిరాములు, చిలుక రమేశ్, వేములవాడ పట్టణ కాపు సంఘం మాజీ అధ్యక్షుడు క్రాంతికుమార్, పలువురు సంఘం నాయకులు అభినందించారు.

రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

మనోహర్‌రెడ్డిని సన్మానిస్తున్న గౌడ కులస్తులు

వేములవాడ రూరల్, మే 22: వేములవాడ మండలం రుద్రవరంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుకా ఎల్లమ్మ సిద్ధోగంలో బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గౌడ కులస్తులు మనోహర్‌రెడ్డిని సన్మానించారు. ఇక్కడ గౌడ సంఘం మండలాధ్యక్షుడు పర్వతి వేణు, ఎంపీటీసీ ఆర్‌సీరావు, నాయకులు తాడెం శ్రీనివాస్, రాజిరెడ్డి, హరికృష్ణ, కట్ట శ్రీనివాస్, పచ్చిమట్ల శ్రీనివాస్, అలువాల పరశురాములు, కట్ట తిరుపతి, మహేశ్, రవీందర్, శ్రీనివాస్ ఉన్నారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

చందుర్తి, మే 22 : మండలంలోని మల్యాల శివారులో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం, శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన దేవ మల్లయ్య, దేవ స్వామి మల్యాల నుంచి శాత్రాజ్‌పల్లికి బైక్‌పై వెళ్తుండగా అదుపుతప్పి చెట్టును ఢీకొన్నారు. గాయాలైన ఇద్దరిని 108లో దవాఖానకు తరలించారు.

పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

వేములవాడ రూరల్, మే 22 : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలిసెట్ ఈనెల 24న ఉదయం 11 నుంచి 1.30 గంటల వరకు జరుగుతందన్నారు. సిరిసిల్ల పట్టణంలో 4 పరీక్షా కేంద్రాలు, అగ్రహారం డిగ్రీ కళాశాలలో ఒక కేంద్రం, తంగళ్లపల్లి ఉన్నత పాఠశాలలో ఒక కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రంలో 10 గంటలలోపు చేరుకోవాలన్నారు. జిల్లాలో 1,651 మంది అభ్యర్థులు ఎంట్రెన్స్‌కు హాజరుకానున్నట్లు తెలిపారు.

వేములవాడ ఇన్‌చార్జి ఎంఈవోగా రఘుపతి

వేములవాడ రూరల్, మే 22: వేములవాడ ఇన్‌చార్జి ఎంఈవోగా దూస రఘుపతిని నియమిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. వేములవాడ ఎంఈవో పనిచేసిన బన్నాజీ ఎన్నికల నిబంధనలు ఉల్లఘించారని సస్పెండ్ చేశారు. దీంతో ఖాళీగా ఉన్న వేములవాడ, వేములవాడ రూరల్ ఎంఈవో పోస్టులో సిరిసిల్ల ఎంఈవోగా ఉన్న దూస రఘుపతిని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలి

వేములవాడ రూరల్, మే 22: వేములవాడ